# "నేను ద్రాక్షావల్లిని"

# (15:1–16:4)

నేను చదువుకునే చోట నార్మన్ రాక్‌వెల్ యొక్క రంగుల పటం వ్రేలాడుతూ ఉంటుంది. మనమందరం ఏదో ఒక విధంగా అనుభవించిన కథను అది తెలియజేస్తుంది: అది గృహాన్ని విడిచి వెళ్లే కథ. ఆ పటంలో, తండ్రి కుమారులు ఒక పాత పాడైపోయిన కుటుంబానికి చెందిన ట్రక్కులో కూర్చున్నారు, ఒకవేళ కాలేజికి వెళ్లే బస్సు అందుకోడానికి కాబోలు. తండ్రి వ్యవసాయదారుని పని వస్త్రాలు ధరించాడు, కుమారుడైతే సూటు టై మీద ఉన్నాడు. తండ్రి ముసలిగను, అలసిపోయినట్టును, అక్కర కలిగియున్నట్టును కన్పిస్తున్నాడు. కుమారుడైతే – కుర్రగాను, బలంగాను, లోకాన్ని చూడ సిద్ధపడినట్టుగాను కన్పిస్తాడు. ఆ పటంలో కొంత విషాదచ్ఛాయలు కన్పిస్తాయి. ఒకరు ఆ తండ్రికొరకును, వారి కుటుంబపు కుక్క కొరకును విచారిస్తారు. అది "వీడ్కోలు" అని దానికి తెలుసు. అది ఏడుస్తూ తలను ఆ యువకుని కాలిపై ఆనిస్తుంది. నేను ఈ పటాన్ని చూచినప్పుడు కొన్ని సార్లు ఆ యువకునితో పోల్చుకుంటాను. ఈ రోజుల్లో తరచుగా నేను తండ్రితో పోల్చుకుంటాను. ఏదో ఒకసారి ఆ కుక్కతో నన్ను గుర్తించుకుంటాను.

రాక్‌వెల్ యొక్క రంగుల పటం ఒక ప్రశ్న అడిగినట్టుంటుంది: "తండ్రి ఆలోచిస్తున్నది ఏమి?" బస్సు వచ్చినప్పుడు ఆ యిద్దరు మనుష్యులు లేచి నిలుస్తారు, "నీవు యిప్పుడు జాగ్రత్తగా ఉండు, వినిపించిందా?" అని గాని "కుమారుడా, నీ తల్లికి ఉత్తరం వ్రాయి, అది ఆమెకు ఎంతో గొప్పగా ఉంటుంది" అని పలికాడా అన్నట్టు అన్పిస్తుంది. అతడు చెప్పే మాటల మీద కంటెను, అతని మనోభావాలను గురించి నేను ఎంతో ఆలోచిస్తూ ఉండవచ్చు; అతడు సిద్ధపడ్డాడా? అతనికి మంచి స్నేహితులుంటారా? జీవిత విజయాన్ని బట్టి అతడు మారతాడా? లోకంలో అతనికి కావలసిన దానినంతటిని తండ్రి అతనికి బోధించాడా?

బస్సు స్టాప్ వద్దనున్నట్టు రాక్‌వెల్ రూపచిత్రంలోని తండ్రి కుమారుల యొక్క బొమ్మలు ఈ పాఠాన్ని చదవడానికి మనలను బాగా సిద్ధం చేస్తాయి. యోహాను 13నుండి 17ల్లో సిలువకు ముందు యేసును చివరి గడియలలో ఉన్నట్టు వర్ణిస్తుంది. 13వ అధ్యాయంలో ఆయన తన శిష్యుల పాదాలను కడిగాడు. 14వ అధ్యాయంలో వారి భయాలను తొలగిస్తాడు. తరువాత 15:1–16:4వరకు – తమ్మును తాము ఎదుర్కోబోయే ఉపద్రవాన్ని శిష్యులు ఎదుర్కోగలుగునట్లు సిద్ధపరచుతూ వారిని ఆదరిస్తాడు. ఆయన లేకుండ వారు ఎదుర్కొనబోయే మూడు ప్రధాన విషయాలను ఎదురు చూస్తూ ఆయన ఈ కార్యం జరిగించాడు.

## విషయం ఒకటి: మనుష్యుల వద్దనుండి కలిగే హింస (15:18-16:4)

నీవంటే ఎవరికైనా యిష్టం లేకుండా పోయిందా లేక ద్వేషించారా అయినా ఎందుకో నీకు ఏమీ అర్థం కాకుండా ఉందా? తన కాలేజి దినాల్లో నా సోదరీమణులలో ఒకరికి ఈలాటి అనుభవం కలిగింది. ఒక విద్యార్థి ఆమెవైపు ద్వేషించినట్టు చూచాడట, అయితే కనీసం ఆ వ్యక్తి ఎవరో కూడా ఈమెకు తెలియదట. కొన్ని సార్లు సైడ్‌వాక్‌లో ఒకరిని ఒకరు దాటుకుంటూ వెళ్లతారట. నా సోదరియైతే, తనవైపు ఒక చిరునవ్వు వేసి మర్యాదగా “హలో” అనుకుంటూ వెళ్లేదట. అయినా, అతడు మాత్రం ముఖం చింపుకుంటాడట. ప్రక్కకు తిప్పుకుంటాడట, విసుగుతో కూడిన నిట్టూర్పు విడుస్తాడట. ఈ వింతైన పరిస్థితిని గూర్చి ఆమె తన స్నేహితులతో చెప్పిందట, అయితే వారు అది నీ ఊహయై ఉండవచ్చునని అన్నారట.

ఒక రోజు నా సోదరీమణి ఆమె స్నేహితులైన యువ జంటతోనూ, ఒక యువకునితోను బయటికి వెళ్లుటకు “బంద్ దినాన్ని” అడిగింది. ఆమె ఒప్పుకొంది. ఆ దినపు రాత్రి సమీపించింది, తనకు కావలసిన విద్యార్థి ఆమెను ద్వేషించాడు. ఆ సాయంకాలం దుర్ఘటన సమయం. ద్వేషించువాడుగా కనిపించక, నిజానికి ద్వేషించాడు. అతడు చెప్పినదేది దయగా లేక వినయంగా లేదు. ఆ దినం సంతోషంగా ఉండాలనే ప్రయత్నం ఏదియూ చేయలేదు. అతని యెడల ఆమె ఏ హానీ చేయనప్పటికీ, ఆమె అతని ఘోర శత్రువై ఉన్నట్టు ప్రవర్తించాడు. దురదృష్టవశాత్తు బడికి వెళ్లడం మానేకి ముందుగా తన స్వగ్రామంలో తన హృదయాన్ని గాయపరచిన ప్రియురాలిని చూచినట్టు అతడు తనను చూచి అలా ప్రవర్తించాడని కొన్ని దినములైన తరువాత ఆమె కనుగొన్నది.

మన లేఖన భాగంలో, కష్టకాలం రాబోతున్నట్టు ప్రభువు తన శిష్యులను హెచ్చరించాడు. త్వరలోనే వారు నా సోదరివలె కలవరపరచబడనున్నారు! బాధాకరమైన అనుభవానికి యేసు తన శిష్యులను పలు విధాలుగా సిద్ధపరచాడు. మొదటిగా, “లోకము మిమ్మును ద్వేషించినయెడల మీకంటె ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు” ఆ విషయం జ్ఞాపకం చేసికొండని ఆయన వారికి తెలిపాడు (15:18). వారు ఆయన శిష్యులైనందున, లోకులు నన్ను హింసించినట్టే మిమ్మును కూడా హింసిస్తారు (15:20). లోకం ఆయన మాట విన్నట్టయితే, వారి మాట కూడా వింటుంది. ఏదియేలాగున్నా, సాధారణంగా లోకము ఆయనను తృణీకరించింది గనుక వారును తృణీకరింపబడడం సహజమేనని ఆయన తెలిపాడు.

వారు అనుభవించబోయే నింద, హింస “వ్యక్తిగతమయ్యింది కాదు” అది ఆయన నామాన్నిబట్టి కలిగేదేయని ఆయన స్పష్టం చేశాడు (15:21). తనను, తన శిష్యులను ద్వేషించినవారు తండ్రిని ద్వేషించువారైయున్నట్టు తన శిష్యులు ఎరగాలని ఆయన కోరుకున్నాడు (15:23). సమీపించుతున్న హింస బహు బాధకరమయ్యింది అయితే అది బహు అర్థ రహితమైనదని యేసు ఎరుగును. అది “నిర్హేతుకమైనది”గా ఆయన దాన్ని చూచాడు (15:25). దానిని ముందుగా ఎరగడంవలన తన శిష్యులు దానిని

సహించడానికి కొంత సులభంగా ఉంటుందని ఆయన నిరీక్షించాడు.

శిష్యులు సమాజ మందిరములలోనుండి వెలివేయబడేది కూడా ఎదురు చూడవచ్చు.[1] తాను వారిని హెచ్చరించిన దానంతటిలో మిక్కిలి బాధకరమైనది ఈ క్రింది ప్రతిపాదనయై ఉండవచ్చు: "మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది" (16:2). తాను సిలువ వేయబడబోయే కాలంలో ప్రభువు వారికి యింతటి కష్టతరమైన సమాచారాన్ని ఎందుకు తెలుపుతున్నట్టు? వారికి కష్టకాలం సంభవించినప్పుడు వారు తొట్రిల్లకుండేలా సిద్ధపరచడమే అందులో ఆయన ఉద్దేశమై యుంది (16:1). ఆలాటి బాధలను గూర్చి ప్రభువు ముందుగానే తమ్మును హెచ్చరించినట్టు వారు జ్ఞాపకం చేసికొన్నట్టయితే, వారు నిరాశ చెందే అవకాశముండదు (16:4). ఆయన ప్రక్కనుండి వారిని ప్రోత్సహించి ఆజ్ఞాపించడం జరుగుతూ ఉంటే, ఈలాటి హెచ్చరికలు వారికి అవసరమైయుండేవి కావు. ఆయన వారిని విడిచివెళ్లడానికి సిద్ధపడుతున్నందున, ఆత్మ సంబంధంగా వారు సజీవులైయుండడానికి ఈ ఉపదేశాలు వారికి అవసరమై ఉన్నాయి.

క్రీస్తు అనుచరులుగా నేడు మన పరిస్థితులు వేరుగా ఉన్నా, మనం ఎదుర్కొనబోయే బాధలను గూర్చి అలాగే మనమును ఆయన మాటలు వినవలసియుంటుంది. నేటి ప్రపంచంలోని కొన్ని చోట్ల క్రైస్తవులను ఎదుర్కొంటున్న వ్యతిరేకత బహు తీవ్రంగా ఉంది. వారు కొట్టబడి చెరసాల పాలుచేయబడ్డారు. వారి ఇండ్లు కాల్చివేయబడ్డాయి; కూడికలు లేకుండ వారికి ఆటంకం కలిగింది. ఆ క్రైస్తవులు ప్రభువు ఈ లేఖన భాగంలో చెప్పిన సంగతులను గ్రహించుకోగలరు. వారు తమ బాధలకు ఆశ్చర్య పడనవసరం లేదు, ఎందుకంటే ప్రభువైన యేసు తానే ముందుగా శ్రమననుభవించాడు!

ఇతర క్రైస్తవులు సాంఘీకమైన హింస అనుభవించినంతగా భౌతికమైన హింస అనుభవించకపోవచ్చు. భౌతికంగా కొట్టబడకపోయినా, తమ విశ్వాసాన్ని బట్టి హేళన చేయబడవచ్చు తాము రూఢియని నమ్మినవాటి విషయమై అపహసింపబడవచ్చు. 1992లో మిఖాయేల్ మెడ్‌వెడ్ హాలివుడ్ వెర్సెస్ అమెరికా (*Hollywood vs. America*) అనే ఒక పుస్తకాన్ని వ్రాశాడు. అందులో మతాన్ని మతసంబంధమైన విలువలను హీనపరచడానికి సినిమా యంత్రాంగం ప్రతి అవకాశాన్ని తీసికొంటున్నట్టు అతడు ప్రదర్శించాడు లేక రుజువు చేశాడు. తరువాత అతడు హాలివుడ్ వెర్సెస్ మతము అనే వీడియోను తయారు చేశాడు. తన పుస్తకంలోను, వీడియోలోను – దేవునియందు విశ్వాసముంచేవారిని వ్యతిరేకించడం హాలివుడ్ సినిమా తీసేవారి ఉద్దేశమైనట్టును, అందులో వారి రాబడులకు నష్టం వాటిల్లినా వారు ఆ పనికి పూనుకున్నట్టును అతడు తెలిపాడు.

కొన్ని సార్లు క్రైస్తవుని సొంత గృహంలోనే హింస అధికం కావచ్చు. భర్తయేగాని లేదా భార్యయేగాని తన జోడీలోని ఒకరి విశ్వాసాన్ని చులకనగా చూడవచ్చు; అవమాన పరచవచ్చు. ఈలాటి హింస భరించడం చాలా కష్టంగా ఉంటుంది. ఇందువలన, మొదటి శతాబ్దంలో క్రైస్తవేతరులతో వివాహం చేసికొన్న క్రైస్తవులు వారితో కలసి జీవించాలన్న ఆదేశమున్నా, క్రైస్తవులు క్రైస్తవేతరులను వివాహం చేసికొనడం యోగ్యం కాదు

(1 కొరింథీ. 7:12-16, 39).

పౌలు – హింసను ఎరుగనివాడు కాదు – అతడు రోమీయులకు యిలా వ్రాశాడు: “శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి” (రోమా 12:18). ఈ వచనంలోని తొలి తొమ్మిది మాటలు సమాధానంగా జీవించడం ఎల్లప్పుడూ మనకు సాధ్యం కాదని సూచిస్తున్నాయి. కొన్ని సార్లు ఆత్మ సంబంధమైన మన వ్యతిరేకులు నెమ్మదిగా ఉండనియ్యరు. అందువలన మనం హింస ఎదుర్కోవలసి వస్తుంది. ఇందును గూర్చి మనం ఆశ్చర్యపడనక్కరలేదు. ప్రభువు యొక్క శ్రమలను జ్ఞాపకం చేసికొంటూ, ఆయనను వెంబడించినందుకు హింస పొందుతామనే ఆయన హెచ్చరికలను జ్ఞాపకం చేసికొంటూ ఉండాలి. ఆయన మాటలు మనం తొట్రుపడకుండా కాపాడడానికి యివ్వబడ్డాయి.

## విషయం రెండు: యేసునుండి వేరుచేయబడడం (15:1-8)

చివరి భాగంతో ఆరంభించడంవలన మన లేఖన విషయంలో అసాధారణ పంథాను అనుసరించాం. ఇలా చేయడంలోగల కారణమేమంటే – ముందుగా ప్రభువు ప్రస్తావించిన బాంధవ్యం యొక్క అవసరతను మనం గుర్తించాలని, చెప్పబడిన సమస్యను ఎదుర్కొన చూడాలని. లేకుంటే, ఈ భాగాన్ని ఆత్మ సంబంధమగు మనోహరమైన పాఠంగానే చూచే అవకాశముంది. అయితే హింస అనే సమస్యకు సంబంధం లేకుండగనే అది కనబడుతుంది. అందువలన, మనం వెనుకనుండి ఆరంభించాం, యిప్పుడు ఆరంభానికి మనం సిద్ధపడియున్నాం.

“నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు” అని ప్రభువైన యేసు తన శిష్యులకు తెలిపాడు (15:1). యోహాను సువార్తలో “నేను” అని దాఖలు చేయబడిన ఏడు ప్రతిపాదనలలో యిది కడసారిది. వ్యవసాయకుడు, ద్రాక్షావల్లి, తీగెలు అనేవి తండ్రికి కుమారునికిని, కుమారుని యొక్క శిష్యులకు మధ్యగల సంబంధానికి దృష్టాంతంగా చూపబడింది. తీగెకు పండిన ఫలాలు శిష్యుల జీవితాల్లోగల దైవభక్తికి సంబంధించినవి.

ఈ ఉదాహరణలో, తీగె ద్రాక్షావల్లిలో నిలిచి అతికియున్నట్టే, శిష్యులు ఆయనతో సన్నిహితంగా అతుకబడియుండాలనే విషయం మీద ప్రభువు యొక్క సందేశం కేంద్రీకరింప బడింది. అలా ఉండడంలో విఫలమైతే, మరణం త్వరలో వస్తుంది. ద్రాక్షావల్లిలో నిలిచియుండడమే ఫలించడానికి తగిన మార్గం. ఫలాలు ఫలించకపోయినా, చావు తప్పదు. ఫలించని ప్రతి కొమ్మ లేక తీగె నరకబడినదై అగ్నిలో పడవేయబడుతుందట (15:6). ఫలించే తీగె మరి ఎక్కువగా ఫలించాలని వ్యవసాయకుడు దానిని చక్కగా చెక్కుతాడంట (15:2). ఈ అధ్యాయం యొక్క ఆరంభ వచనాలలో, యేసును అనుస రించడంలో భవిష్యత్తులో ఆయన శిష్యులకు కష్టంగా ఉంటుందనడానికి కొమ్మలను నరకడం అనే ఆలోచనలో సూచించాడు.

శిష్యులు ఆయనయందు “నిలిచియుండడం” యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి

పలికాడు. ఈ ఏడు (15:1-7) వచనాలలో ఏడు సార్లు ప్రభువు యొక్క పెదవుల మీద "నిలిచియుండు" అని పదం కన్పిస్తుంది. అంటే, "కొనసాగవలెనని" లేక "ఉండిపోవాలని" దాని భావమైయుంది. తీగెలు ద్రాక్షావల్లినుండి తమ స్వభావాన్ని పొందునట్టుగా, శిష్యులు తమ జీవనాధారాన్ని ప్రభువు వద్దనుండి పొందుతారు. అలాటి ముఖ్యమైన సమయంలో దీనిని మరచిపోవడం వారికి విపత్కరమైయుంటుంది. వారు ద్రాక్షావల్లినుండి వేరు చేయబడినవారైతే, వారు వ్యవసాయకునిచేత కాల్చివేయబడతారు.

తరువాత ఇరవైనాల్గు గంటలలో శిష్యులు గొప్ప యిబ్బందులకు గురి కానున్నారు, మరియు వారికి కోరుకునే పలు మార్గాలున్నాయి. మనం కూడా, వ్యతిరేకతను ఎదుర్కొంటాం, అది భౌతికమైయింది కాక ఆత్మ సంబంధమైనదే. ప్రభువు శిష్యులుగా మన ఎదుట కూడా కోరుకోగల మార్గాలున్నాయి.

యేసు నిమిత్తము ద్వేషింపబడినప్పుడు, మనం మానుకోవచ్చు.
యేసు నిమిత్తము ద్వేషింపబడినప్పుడు, మోసగింపబడినట్లు మనం భావించవచ్చు.
యేసు నిమిత్తము ద్వేషింపబడినప్పుడు, మన గుర్తింపులను మనం మార్చుకోవచ్చు.
యేసు నిమిత్తము ద్వేషింపబడినప్పుడు, ద్రాక్షావల్లికి వేలాడవచ్చు!

## విషయం మూడు: ప్రేమ యొక్క ఆవశ్యకత (15:9-17)

ద్రాక్షావల్లిలో "నిలిచియుండడం"తో పాటు, శిష్యులు ప్రేమలో "నిలిచియుండ వలసిందిగా" పిలువబడ్డారు. ప్రేమ అనేది యేసు అనుచరులకు తప్పనిసరియై ఉంటుంది! ముందుగా, శిష్యుల పాదాలు కడగడంవలన, తన ఉపదేశంలో ప్రేమ ఎంత ముఖ్యమైనదో ప్రభువు ప్రదర్శించాడు. ఆ సందర్భంలో ఆయన యిలా అన్నాడు,

> మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను (13:34, 35).

"నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను" – "నా ఆజ్ఞవలె" అంటూ దాని యొక్క తప్పనిసరి తనాన్ని ఆయన సూచించాడు (15:12). దేవునియెడల ప్రేమ కలిగియుండడం, ఒకరియెడల ఒకరు ప్రేమ కలిగియుండడమనేది సువార్త సందేశానికి కేంద్ర బిందువు (మత్తయి 22:34–40). యోహాను సువార్తలోని ఈ భాగంలో కూడా "ప్రేమ" నొక్కి చెప్పబడింది. మొదటి పండ్రెండు అధ్యాయాలలో "ప్రేమ" అనేది ఆరు సార్లు మాత్రమే కన్పిస్తుందని, 13నుండి 17 అధ్యాయాలవరకు అది ముప్పైయొక్క సారి కన్పిస్తుందని సి. హెచ్. డోడ్ గుర్తించాడు![2]

ఈ భాగంలో "ప్రేమ" అనేది భావనాత్మకమైన అనుభవం కాదు. కాని ఆయన తన సిలువ మరణంలో ప్రదర్శించిన ప్రేమవంటిదని ప్రభువు సూచించాడు. "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేదు" (15:13) అని ప్రభువు పలికినప్పుడు ఆయన శిష్యులు ఆ మాటలను అర్థం చేసికోలేకపోయి

ఉండవచ్చు. అయితే మరు దినాన జరుగబోయే ఆయన మరణాన్ని గూర్చి ఆయన మాట్లాడినట్టు నీవు నేను గ్రహించుకోగలం. ఆనాటివలెనే ఆయన శిష్యులు నేడును పిలువబడ్డారు – ఎందుకో తెలుసా? ప్రభువును సిలువకు నడిపించినలాంటి ప్రేమను అనుకరించడానికి.

## ముగింపు

తన్ను వెంబడింప తెగించిన వారు హింసను ఎదురు చూడ వచ్చునని ప్రభువు ముందుగానే హెచ్చరించాడు. ఏదో ఒక రూపంలో, క్రైస్తవులందరు తమ విశ్వాసాన్ని బట్టి హింస పొందుతారు. అది సంభవించినప్పుడు, మనం చేయవలసిందేమి? దానికి ప్రభువు యిచ్చే జవాబేమంటే – "ద్రాక్షావల్లిలో నిలిచియుండు" మరియు "ఒకరినొకరు ప్రేమించుకొనండి" అనేదే.

ఈ ఉపదేశాలను ఆయన యిచ్చిన మీదట, యేసు సిలువకు వెళ్లాడు. లోకము ఎన్నడూ కని విని ఎరుగని ప్రేమను ఆయన అక్కడ ప్రదర్శించాడు. కాని, ఆయన తిరిగి అలా ప్రేమింపబడలేదు. దానికి బదులు, ఆయన దూషింపబడ్డాడు, ఉమ్మివేయబడ్డాడు, కొట్టబడ్డాడు, అవమానపరచబడ్డాడు కడకు చంపబడ్డాడు కూడా. అది మరల లోకం ఎన్నడూ కని విని ఎరుగని బహు అర్ధ రహితమైన ద్వేషంతో కూడిన భయంకరమైన దృశ్యం. ఈ పిచ్చితనంలో కూడా, ప్రభువైన యేసు విశ్వాసాన్ని, ప్రేమను ప్రదర్శించాడు. ఆయన శ్రమను ఎదుర్కొని దాన్ని జయించే మార్గాన్ని సూచించాడు.

నేనుండే చోట, ఒక రోజు అసాధారణంగా చెడుగా ఉన్నప్పుడు దానినొక విధంగా వ్యక్తం చేస్తారు. "ఈలాటి రోజులు ఉంటాయని మా అమ్మ ఎప్పుడూ చెప్పుతూ ఉండేది." క్రీస్తు నామం ధరించుకునే ఆధిక్యత కొరకు అలాటి రుసుము చెల్లించవలసిందిగా మనం పిలువబడినప్పుడు, అదేవిధంగా మనం యిలా చెప్పవచ్చు: "ఈలాటి రోజులు ఉంటాయని నా ప్రభువు చెప్పాడు." శ్రమ వస్తుందని మాత్రమే కాదు, అది వచ్చినప్పుడు ఏమి చేయాలో కూడా చెప్పాడు: ద్రాక్షావల్లిని అంటుకొనియుండి, ఒకరినొకరు ప్రేమించు కోమని!

---

సూచనలు

[1]9:22, 24, 35లను చూడు. సమాజ మందిరంలోనుండి వెలివేయడమంటే, తాత్కాలికంగా ఆరాధనా స్థలంనుండి ఖాళీ చేయించడం కాదు. సమాజ మందిరమనేది ఒక సమాజం యొక్క సాంఘీక మత సంబంధమైన కేంద్రమైయుంటుంది. యేసును వెంబడించిన దానికి పర్యవసానంగా ఒకడు తన సొంత కుటుంబంనుండియు స్వజనంనుండియు వేరు చేయబడతాడు. [2]C. H. Dodd, *The Interpretation of the Fourth Gospel* (Cambridge: The University Press, 1958), 398.